19-09-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - స్మృతి యొక్క పురుషార్థం ద్వారానే కర్మాతీతులుగా అవుతారు, అందుకే ఎప్పుడూ స్వయాన్ని అన్నీ తెలిసినవారిగా భావించకండి, స్మృతి యొక్క బలముతో మీలో ఏ లోపాలైతే ఉన్నాయో వాటిని తొలగిస్తూ ఉండండి"

ప్రశ్న:- పిల్లలందరి అవస్థను దృఢంగా చేసేందుకు తండ్రి ఏ ఛాలెంజ్ చేస్తారు?

జవాబు:- పిల్లలూ, భోజనం తయారుచేసేటప్పుడు పూర్తి సమయమంతా స్మృతిలో ఉండి చూపించండి - తండ్రి పిల్లలతో ఈ ఛాలెంజ్ చేస్తారు. శివబాబా స్మృతిలో భోజనం తయారుచేస్తే అందులో శక్తి నిండుతుంది, అవస్థ చాలా బాగా తయారవుతుంది. కానీ పిల్లలు మర్చిపోతారు. దీని కొరకు ఒకరికొకరు స్మృతిని కలిగించుకునే పురుషార్థము చేయండి. డబుల్ సేవను చేయాలి. కర్మణా సేవతోపాటు నరుని నుండి నారాయణునిగా తయారుచేసే సేవను కూడా చేయండి.

పాట:- ఓర్పు వహించు ఓ మానవా... (ధీరజ్ ధర్ మనువా...)

ఓం శాంతి. ఈ విధంగా ఎవరు అన్నారు మరియు ఎవరితో అన్నారు? తండ్రి కూర్చొని పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. భక్తి మార్గంలో ఈ విధంగా చెప్పడం జరుగుతుంది. ఎప్పుడైతే పరమపిత పరమాత్మ వస్తారో, అప్పుడు వారే స్వయముగా వచ్చి ఓర్పును అందిస్తారు, ఇంకే మనుష్యమాత్రులు ఓర్పును ఇవ్వలేరు. ఇప్పుడు సుఖమయమైన రోజులు వస్తాయని మీకు తెలుసు. తండ్రి సుఖధామానికి తీసుకువెళ్ళేందుకు వచ్చారు. ఇది దుఃఖధామము. ఇవన్నీ భక్తి మార్గపు పాటలు. ఇక్కడైతే తండ్రి సమ్ముఖంగా కూర్చున్నారు. పిల్లలు ఏమీ అనవలసిన అవసరముండదు. మా సుఖమయమైన రోజులు వస్తున్నాయి - అని పిల్లలకు తెలుసు. మనం సుఖమయమైన రాజధానిని స్వయంగా శ్రీమతంపై స్థాపన చేస్తున్నాము, దివ్యమైన మతంపై నడుచుకుంటున్నాము. ఒకటేమో - దివ్యమైన మతము, ఇంకొకటి - అసురీ మతము. దివ్యమైన మతము ఒకటే ఉంటుంది, దానిని శ్రీమతము అని అంటారు. అసురీ మతము అనగా అసురీ పతిత మతము, దివ్యమైన మతము అనగా దైవీ పావన మతము. శ్రీమతము గురించి మరియు అసురీ మతము గురించి మీరు అర్థం చేసుకుంటారు. పావనులనే దివ్యమైనవారు అని అంటారు, పతితులను అసురులు అని అంటారు. ఈ ప్రపంచమే పతిత ప్రపంచము. ఇక్కడ పావన మనుష్యులు ఎవ్వరూ లేరు. పావన మతాన్ని ఇచ్చేవారు ఒక్క పతిత-పావనుడైన తండ్రియే. వారిని అందరూ తలచుకుంటారు. పావన సృష్టి అని సత్యయుగాన్ని, పతిత సృష్టి అని కలియుగాన్ని అంటారు. ఇక్కడ అందరూ అసురులుగానే ఉన్నారు. దివ్యమైన తండ్రి ఒక్కరే ఉంటారు. పతిత ప్రపంచములో దివ్యమైన తండ్రి ఎవ్వరూ ఉండరు. ఇప్పుడు ఇది సంగమయుగము. ఈ యుగము మీ కొరకే ఉంది, ప్రపంచము కొరకు లేదు. సంగమయుగము రావడానికి ఇంకా ఎన్నో సంవత్సరాలు పడుతుంది అని ప్రపంచం భావిస్తుంది. పతిత కలియుగాన్ని పావన సత్యయుగముగా తయారుచేసేందుకే తండ్రి వస్తారు. ఆ మాటకొస్తే కుమార-కుమారీలు కూడా దివ్యంగా, పావనంగానే ఉంటారు, కానీ మళ్ళీ పతితులుగా తప్పకుండా అవ్వాల్సి ఉంటుంది. వికారాల ద్వారా జన్మ తీసుకుంటారు, అందుకే ఈ వికారీ ప్రపంచంలో దివ్యమైనవారు ఎవ్వరూ ఉండరు. దివ్యమైనవారు అని నిర్వికారులనే అంటారు. నిర్వికారులు నిర్వికారీ ప్రపంచంలోనే ఉంటారు. అది ఉన్నదే వికారాలు లేని, సంపూర్ణ నిర్వికారీ ప్రపంచము. సంపూర్ణ నిర్వికారీ ప్రపంచం ఉన్నప్పుడు మరి సంపూర్ణ వికారీ ప్రపంచం కూడా ఉంటుంది. ఇది సంపూర్ణ అసురీ ప్రపంచము. సంపూర్ణ దివ్యమైన ప్రపంచము అని సత్యయుగాన్ని అంటారు.

ఇప్పుడు పిల్లలైన మిమ్మల్ని దివ్యమైన తండ్రి ఓర్పు కలవారిగా తయారుచేసారు. దివ్యమైన జీవాత్మ అని అంటారు, అంతేకానీ ఆత్మను మాత్రమే దివ్యమైనది అని అనలేరు. ఆత్మలైతే నిరాకారీ లోకములో ఉంటాయి. దివ్యమైన మనుష్యులు పవిత్ర ప్రపంచంలో ఉంటారు. ఇదంతా అపవిత్ర ప్రపంచము. అపవిత్ర ప్రపంచాన్ని పవిత్ర ప్రపంచంగా తయారుచేయడము - ఇది నిరాకారుడైన ఆ దివ్యమైన తండ్రి పని మాత్రమే. పిల్లలూ, ఇప్పుడు సత్యయుగం వస్తోంది అంటూ పిల్లలైన మీకు ఇప్పుడు ఓర్పు లభిస్తుంది. సుఖధామాన్ని స్థాపన చేయడంలో సమయమైతే పడుతుంది. వెంటనే దుఃఖధామము వినాశనమై సుఖధామము స్థాపనవ్వడమనేది జరగదు. మీకు కూడా చూడండి, ఎంత సమయం పట్టింది! పతిత సృష్టి ఎంత పెద్దది! మీరు కూడా అర్హులుగా అవ్వాలి కదా. మేము ఇప్పుడు స్వర్గంలోకి వెళ్ళేందుకు ఇంకా పూర్తిగా అర్హులుగా అవ్వలేదు అని మీరే స్వయం అంటారు. పూర్తి అర్హులుగా తయారైతే ఇక కర్మాతీత అవస్థ ఏర్పడుతుంది. కానీ చాలామంది దేహాభిమానం ఉన్న కారణంగా ఎలా భావిస్తారంటే - మేమైతే

సంపూర్ణులుగా అయిపోయాము, మాకు శ్రీమతం యొక్క అవసరం లేదు. అందుకే స్మృతి చేయరు. తండ్రి స్మృతి ద్వారానే శ్రేష్ఠముగా అవుతారు. మేము నిరంతరం తండ్రిని స్మృతి చేస్తున్నాము అని ఎవ్వరూ అనలేరు. మేమైతే నిరంతరం స్మృతిలో ఉంటున్నాము అని ఎవ్వరూ లోలోపల భావించకండి. స్మృతిలోనే ఉంటూ ఉంటే ఇంకేం కావాలి. ఒకవేళ ఎవరైనా పూర్తి రోజంతా స్మృతిలో ఉన్నా సరే కర్మాతీత అవస్థ ఏర్పడుతుంది. బాబా స్మృతిలో ఉండటము చాలా కష్టం. సుఖధామములో రాజ్య భాగ్యాన్ని తీసుకునేందుకు మీరు పురుషార్థము చేస్తున్నారు. స్వయాన్ని చూసుకోవాలి - ఒకవేళ నాలో చాలా వికారాలు ఉన్నట్లయితే, లోపాలు ఉన్నట్లయితే నేను అంతటి ఉన్నత పదవిని పొందలేను, నిరంతరం స్మృతి పరుగును తీయలేను. స్వయాన్ని - నేను సంపూర్ణుడిని అనుకుంటూ అన్నీ తెలిసినవారిగా భావించకూడదు. శివాలయమైన సత్యయుగంలోనే సంపూర్ణులు ఉంటారు. మొత్తం భారత్ అంతా శివాలయముగా అవుతుంది. లక్ష్మీ-నారాయణుల రాజ్యము కొనసాగుతుంది. మందిరంలో రాజ్యమైతే చేయరు కదా. శివాలయమైన సత్యయుగంలో దేవీ-దేవతలందరూ రాజ్యం చేస్తారు. అయితే పూజ కొరకు ముఖ్యంగా లక్ష్మీ-నారాయణుల చిత్రాన్ని తయారుచేసి వారి మందిరాన్ని నిర్మిస్తారు. మొదటి నంబరు వారికే పూజ జరుగుతుంది. ఇప్పుడు వారి జడమైన మందిరాలు ఉన్నాయి. చైతన్యంలో ఎప్పుడైతే రాజ్యం చేస్తారో అప్పుడు విశ్వాధిపతులుగా ఉంటారు. వారు ఉండడం భారత్ లోనే ఉన్నా, విశ్వాధిపతులుగా ఉన్నారు కదా. ఇతర ఏ రాజ్యమూ లేనే లేదు. మనం ఇప్పుడు మళ్ళీ మన దివ్యమైన రాజ్యాన్ని స్థాపన చేస్తున్నాము.

పావన ప్రపంచంలోకి వెళ్ళేందుకు మొదట తప్పకుండా పావనంగా అవ్వాల్సి ఉంటుంది. ఇందులో ఎంతో శ్రమించవలసి ఉంటుంది. ఎప్పటివరకైతే జీవించి ఉంటారో అప్పటివరకూ స్మృతిలో ఉండాలి మరియు జ్ఞాన వర్షమైతే కురుస్తూనే ఉంటుంది. రకరకాలుగా అర్థం చేయించడం జరుగుతుంది. వాస్తవానికి లక్ష్మీ-నారాయణులను తప్ప దివ్యమైనవారు లేక పవిత్రులు అని ఇంకెవ్వరినీ అనలేరు. తండ్రి స్వర్గ స్థాపన చేస్తారు. అయినా అది మళ్ళీ నరకముగా తయారవుతుంది. డ్రామాయే సుఖ-దుఃఖాలతో కూడుకున్నదిగా తయారైంది. శంకరాచార్యులు వచ్చి తమ ధర్మాన్ని స్థాపన చేస్తారు, అయినా కానీ ఆ శాఖోపశాఖలు పాతవిగా అవుతాయి కదా. సన్యాసులకు మహిమ ఉంది. రామతీర్థుడు, వివేకానందుడు మొదలైనవారందరూ మహిమ చేయబడతారు ఎందుకంటే వారు శంకరాచార్యుని తర్వాత వచ్చినవారు. కొత్త-కొత్తవారు వచ్చినప్పుడు వారు తమ ప్రత్యక్షతను చూపిస్తారు. కానీ దీనిని శివాలయం అనైతే అనరు. శివుని ద్వారా స్థాపన చేయబడిన సత్యయుగము ఒక్కటే. మనుష్యులకు ఈ విషయాల గురించి ఏమాత్రమూ తెలియదు. కేవలం అలా విన్నంత మాత్రాన ఎవరూ అర్థం చేసుకోలేరు. మొదటైతే 7 రోజులు వచ్చి లక్ష్యము-ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవాలి. ఇంకే చదువులోనూ - మొదట 7 రోజులు అర్థం చేసుకోండి అని ఈ విధంగా చెప్పడం జరుగదు. లక్ష్యము ఇవ్వబడే పాఠశాల ఇది ఒక్కటే. మొట్టమొదటైతే తండ్రిని అర్థం చేసుకోండి.

తండ్రి అంటారు, నేను పిల్లల సేవ చేయడానికి వచ్చాను. కల్ప పూర్వమువారు ఎవరైతే ఉంటారో వారే వస్తారు. ఎప్పటివరకైతే నిశ్చయబుద్ధి కలవారిగా అవ్వరో, అప్పటివరకూ బుద్ధిలోకి రాదు, అందుకే బాబా అడుగుతారు - ఎంతవరకు నిశ్చయమేర్పడింది? ఇదేమీ పల్లెటూరి సత్సంగము కాదు. ఇతర సత్సంగాలలోనైతే - ఫలానా మహాత్మ గీతను వినిపిస్తారు, ఫలానావారు వేదాలను వినిపిస్తారు అని అంటారు. ఇక్కడ మహాత్ములు మొదలైనవారెవరూ లేరు. ఇక్కడైతే తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. మొదట ఎప్పటివరకైతే నిశ్చయముండదో, అప్పటివరకూ ఏమర్థం చేసుకుంటారు. ఆ సత్సంగాలు మొదలైనవాటిలో - వీరు ఫలానా వేదాన్ని వినిపిస్తారు, రాజవిద్యను చదివిస్తారు అని భావిస్తారు. ఇక్కడైతే వేదాలు, శాస్త్రాలు లేక రాజవిద్య మొదలైనవాటి విషయమేదీ లేదు. బాబా వీరి ద్వారా చదివిస్తున్నారని మీకు తెలుసు. ఎప్పటివరకైతే ఇది అర్థం చేసుకోరో అప్పటివరకూ ఏం చేస్తారు? ఇంకా వాయుమండలాన్ని పాడు చేస్తారు. ఇక్కడ మీలో కూడా - అందరూ శివబాబా స్మృతిలో వింటారని కాదు, అలాగే శివబాబా బ్రహ్మా ద్వారా చదివిస్తున్నారని అందరూ భావిస్తారని కాదు. ఇది శివబాబా చదివించే చదువు... అని ఏమాత్రం అర్థం చేసుకోరు. చాలా కష్టం మీద ఏ ఒక్కరో యథార్థ రీతిగా అర్థం చేసుకుంటారు. చదివించేవారు శివబాబా - ఇది స్మృతిలో ఉండాలి మరియు రోజంతా - మేము విద్యార్థి అన్నది బుద్ధిలో ఉండాలి, అప్పుడు నంబరువన్ లోకి వెళ్ళిపోతారు. కానీ మీలో కూడా నంబరువారుగా ఉన్నారు. బాబా అంటారు, చదివించే నన్ను స్మృతి చేయండి. నేనే తండ్రిని, టీచరును మరియు గురువును. ముగ్గురినీ కలిపి స్మృతి చేయాలి. లౌకిక సంబంధంలో తండ్రి వేరుగా, టీచరు వేరుగా, గురువు వేరుగా ఉంటారు. ఇక్కడ ఒక్కరినే స్మృతి చేయాలి మరియు ఇది చాలా సహజము. కానీ మాయ స్మృతిని నిలవనివ్వదు. ఘడియ-ఘడియ బుద్ధియోగాన్ని తెంచేస్తుంది. పిల్లలైన మీరు పరస్పరంలో కూర్చుంటారు కదా. ఎవరైనా మెషీన్ ను ఉపయోగిస్తుంటే లేక పెన్నును తీస్తుంటే, శివబాబా స్మృతిలో ఉంటూ మెషీన్ ను

ఉపయోగిస్తున్నారా? శివబాబా స్మృతిలో, బాబా యజ్ఞము కొరకు వెన్నను తీస్తున్నాను. ఇది ఎంత సంతోషకరమైన విషయము. యజ్ఞము కొరకు భోజనాన్ని తయారుచేస్తున్నాను. సంతోషము కలుగుతుంది కదా. కానీ మళ్ళీ ఘడియ-ఘడియ మర్చిపోతారు, కావున మళ్ళీ స్వయం పురుషార్థం చేయవలసి ఉంటుంది. ఒకరికొకరు స్మృతిని కలిగించే పురుషార్థాన్ని చేయించేవారు కావాలి. ఎంతైనా శివబాబాను స్మృతి చేస్తూ భోజనాన్ని తయారుచేస్తే శక్తి నిండుతుంది, మీ అవస్థ చాలా బాగా తయారవుతుంది. కానీ అలా జరగటం లేదు. బ్రహ్మా భోజనానికైతే ఎంతో మహిమ ఉంది, కానీ ఎప్పుడైతే ఆత్మ శివబాబా స్మృతిలో ఉంటూ తయారుచేస్తుందో అప్పుడే. శక్తులు యొక్క అటువంటి భండారా (వంటిల్లు) ఉండాలి. స్మృతిలో ఉంటూ భోజనాన్ని తయారుచేస్తేనే శక్తి లభించగలదు. కానీ ఇది కూడా శక్తుల యొక్క బుద్ధిలోకి రాదు. వచ్చినట్లయితే పురుషార్థం చేస్తారు. శివబాబాను స్మృతి చేస్తూ తమ స్వహస్తాలతో భోజనం తయారుచేయాలని బాబాకు మనసు కలుగుతుంది. అభ్యాసం చేయాలి. స్మృతి నిలుస్తుందా అని చూడాలి. బాబా ఛాలెంజ్ చేస్తారు - ఎవరెవరైతే భండారాలో ఉన్నారో, వారంతా ప్రయత్నించండి. ఒక్క గంట కూడా స్మృతి చేయలేరని బాబాకు తెలుసు. స్మృతి చేసేవారు జ్ఞానవంతులైతే డబుల్ సేవలో నిమగ్నమవ్వాలి. ఎప్పటివరకైతే ముళ్ళను పుష్పాలుగా తయారుచేయరో, అప్పటివరకూ ఎందుకూ పనికిరారు. ఎవరైతే నరుడిని నారాయణుడిగా తయారుచేసే సేవను చేస్తారో, వారే రాజ్యానికి అర్హులుగా అవుతారు. ఎంతగా భాగ్యంలో ఉంటే, అంతగా వారు తమ పురుషార్థంతో భాగ్యాన్ని పొందుతూ ఉంటారు. తండ్రి అయితే అందరికీ చెప్తారు - ఎంత చేస్తారో, ఎవరు చేస్తారో వారు అంత పొందుతారు.

తమ అతి ప్రియమైన తండ్రిని స్మృతి చేయాలి. స్మృతిలోనే శ్రమ అంతా ఉంది. బాబా కూడా అంటారు - నేను ఎన్నో ఉపాయాలను రచిస్తాను కానీ అది సాధ్యం కాదు. ఇందులో ఎంతో శ్రమ ఉంది. శ్రమిస్తూ-శ్రమిస్తూ అంతిమంలో కర్మాతీత అవస్థ ఏర్పడుతుంది. అప్పుడు సాక్షాత్కారాలు పొందుతూ ఉంటారు. అప్పుడు ఇక మాయ రాదు. ఇక్కడ కూర్చుని-కూర్చునే అందరూ దివ్యదృష్టిలో చూస్తూ ఉంటారు. ఇప్పుడైతే టెలివిజన్ లో చూస్తారు. టెలివిజన్ అనేది దివ్యదృష్టి ఏమీ కాదు. వినాశన సాక్షాత్కారాన్ని, వైకుంఠ సాక్షాత్కారాన్ని టెలివిజన్ లో చూడలేరు. ఎవరు ఎంత జ్ఞానీలు మరియు యోగీలుగా ఉంటారో, అంతగా వారికి వైకుంఠ రాజధాని కనిపిస్తూ ఉంటుంది. టెలివిజన్ లేకుండానే మీరు జర్మనీ, లండన్ మొదలైనవాటిని చూస్తూ ఉంటారు. టెలివిజన్ కన్నా ఈ దివ్య చక్షువుతో కలిగే సాక్షాత్కారాలు అద్భుతమైనవి. సత్యమైన హృదయంతో తండ్రి సేవలో నిమగ్నమవ్వాలి, అప్పుడు ఆనందము కలుగుతుంది. బాబా అంతిమంలో ఎంతో పాలన చేస్తారు అని బుద్ధి కూడా చెప్తుంది. అటూ ఇటూ తిప్పడము, విహరింపజేయడము, ఆహ్లాదపరచడము, ఇదంతా పాలనే కదా. ఆ విధంగా జరిగేందుకు అర్హులుగా కూడా అవ్వాలి కదా. అర్హులుగా తయారుచేసేవారిని స్మృతి చేయడం ద్వారానే అర్హులుగా అవుతూ ఉంటారు. ఎంతగా స్మృతి చేస్తారో మరియు స్వదర్శన చక్రాన్ని త్రిప్పుతూ ఉంటారో, అంత లాభం ఉంటుంది. బీజాన్ని స్మృతి చేయడం ద్వారా వృక్షము కూడా గుర్తుకొస్తుంది. ఈ విషయాలను మీరు తప్ప ఇంకెవ్వరూ అర్థం చేసుకోలేరు. ఈ స్మృతి మరియు జ్ఞానము ద్వారా మనము ఇంతగా జమ చేసుకుంటాము. ఈ వారసత్వము ఎక్కడి నుండి లభించింది అన్నది అక్కడ తెలియదు. ఇది తమ సంగమయుగపు సంపాదన అని అక్కడ వారికేమైనా అర్థమవుతుందా. రాజ్యాధికారం లభిస్తుంది. మీరు సదా సుఖమయంగా ఉంటారు. ఇది చాలా గొప్ప లక్ష్యము. ఇప్పుడు మీరు దివ్యమైనవారిగా అవుతారు. మొత్తం ప్రపంచమంతా అసురీగా ఉంది. మీరు మనుష్యుల నుండి దేవతలుగా, దివ్యమైనవారిగా అవుతున్నారు. మనుష్యులను దేవతలుగా తయారుచేసేవారు ఒక్క గాడ్ ఫాదరే. ఫాదర్ అన్న పదాన్ని ఉపయోగించటము చాలా సహజము. ఎవరైనా పెద్దవారిని, వృద్ధులను చూస్తే, వారిని బాబా లేక పితాజీ అని అంటారు. వృద్ధులు వృద్ధులను చూస్తే సోదరులుగా భావిస్తారు. చిన్నవారు పెద్దవారిని చూస్తే తండ్రిగా భావిస్తారు. నిరాకార తండ్రి గురించైతే ఎవరికీ తెలియదు. కేవలం నామమాత్రంగా గాడ్ ఫాదర్ అని అనేస్తారు కానీ తాము ఒక ఆత్మ అని, వారు తమ తండ్రి అని భావించరు. తండ్రి తప్పకుండా వారసత్వాన్ని ఇస్తూ ఉండవచ్చు. మన తండ్రి మనకు వారసత్వాన్ని ఇస్తున్నారని ఇప్పుడు మీకు తెలుసు. ఈ వారసత్వము కొరకే మనము పదే-పదే పిలిచేవారము, ప్రార్థన చేసేవారము. ఇప్పుడు వారే చదివిస్తున్నారు. ఇప్పుడు మనము ప్రార్థన లేక భక్తిని చేయడం నుండి విముక్తులుగా అయ్యాము. ఇది చాలా ఆనందదాయకమైన జ్ఞానము. మీరు మా అనంతమైన తండ్రి అని అంటారు, మరి నన్ను వదిలి లౌకిక తండ్రి వైపుకు బుద్ధి ఎందుకు వెళ్తుంది? కానీ ఎవరి భాగ్యములోనైనా లేకపోతే వారి బుద్ధిలో కూర్చోదు. మా భాగ్యంలో రాజయోగము యొక్క రాజ్యాధికారం లేదు అని వారు స్వయమే అంటారు, ఇక తండ్రి ఏం చేయగలరు? భాగ్యాన్ని ఎందుకు తయారుచేసుకోరు? భాగ్యాన్ని తయారుచేసుకునేందుకు ఎవరికీ వద్దు అనరు. భాగ్యములో లేకపోతే బాబాను వదిలేస్తారు. అప్పుడు మాయా పిల్లి బుద్ధిలో అలజడి సృష్టిస్తుంది. తండ్రి కూడా ఏం చేయగలరు? మాయా పిల్లిపై విజయం పొందాలి. కార్య వ్యవహారాలు చేసుకుంటూ శివబాబా స్మృతి ఉన్నట్లయితే చాలా లాభం కలుగుతుంది. ఒక్క

నిమిషము స్మృతి చేసినా చాలా లాభం కలగగలదు. ఒకరినొకరు అప్రమత్తం చేసుకోండి. ఇక ఆ తర్వాత ఎవరైనా అంగీకరించినా, అంగీకరించకపోయినా అది వారి ఇష్టం. బాబా యుక్తులనైతే ఎన్నో చెప్తూ ఉంటారు. అచ్ఛా.

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. పరస్పరం ఒకరికొకరు తండ్రి స్మృతిని కలిగించుకునే పురుషార్థం చేయాలి. తండ్రిని, టీచరును, సద్గురువును, ముగ్గురినీ కలిపి-కలిపి స్మృతి చేయాలి. భోజనాన్ని తయారుచేసే లేక తినే సమయంలో స్మృతిలో తప్పకుండా ఉండాలి.

2. సత్యమైన హృదయంతో తండ్రి సేవలో నిమగ్నమవ్వాలి. ముళ్ళను పుష్పాలుగా, మనుష్యులను దేవతలుగా తయారుచేసే సేవను చేయాలి.

వరదానము:- వ్యక్త భావము నుండి అతీతంగా ఉంటూ ఫరిశ్తాగా అయి ఎగురుతూ ఉండే సర్వ బంధనాల నుండి ముక్త భవ

దేహపు ధరణి వ్యక్త భావము. ఫరిశ్తాగా అయిపోయారు అన్నప్పుడు ఇక దేహపు ధరణిలోకి ఎలా రాగలరు. ఫరిశ్తాలు ధరణిపై పాదము మోపరు. ఫరిశ్తా అనగా ఎగురుతూ ఉండేవారు. వారిని క్రింది ఆకర్షణలు ఆకర్షించలేవు. క్రింద ఉన్నట్లయితే వేటగాళ్ళు వేటాడుతారు, పైన ఎగురుతూ ఉన్నట్లయితే ఎవ్వరూ ఏమీ చేయలేరు. అందుకే ఎంత సుందరమైన బంగారు పంజరమైనా, అందులో కూడా చిక్కుకోకూడదు. సదా స్వతంత్రులు, బంధనముక్తులే ఎగిరే కళలోకి వెళ్ళగలరు.

స్లోగన్:- అసంభవాన్ని సంభవం చేసి సఫలతను అనుభవం చేసేవారే సఫలతా సితారలు.